నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | పేజీలు 8

ఎన్నికల నిర్వహణకు
## అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మిగతా 2లో

## ఉగాది మహోత్సవాలకు
# వేళాయె


పాతాళ గంగలో పుణ్య స్నానాలచరిస్తున్న భక్తులు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** ఉగాది మహోత్సవాలకు శ్రీగిరి ముస్తాబైంది. ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠలో ఒకటైన శ్రీశైల మహా క్షేత్రంలో ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 5 రోజుల పాటు ఉగాది మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శ్రీశైల దేవస్థానం అన్ని ఏర్పాట్లను చేస్తుంది. కర్ణాటక, మహారాష్ట్రలోని మిగతా 2లో

- శ్రీగిరిపై 6వ తేదీ నుండి 10 వరకు ఉగాది మహోత్సవాలు
- ప్రతిరోజు అమ్మవారికి విశేష అలంకారం, స్వామి అమ్మవార్లకు వివిధ వాహన సేవలు
- ఉగాది మహోత్సవాల్లో భక్తులకు స్వామి వారి దూరదర్శనం
- నేటితో ముగియనున్న స్వామివారి స్పర్శ దర్శన భాగ్యం
- కన్నడ భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు..

ప్రత్యేక దృష్టి సారించిన ఈవో డి.పెద్దిరాజు


శ్రీశైల ఆలయం


మాట్లాడుతున్న భువనేశ్వరి

భారతదేశంలో
## రాజధాని లేని రాష్ట్రం
# ఏపీ
: నారా భువనేశ్వరి

- దుర్మార్గపు పాలనకు చరమగీతం చెప్పండి
- టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటాం
- నిజం గెలవాలి కార్యక్రమంలో రెండు కుటుంబాలను పరామర్శ



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వచ్చే ఎన్నికల్లో అరాచక పాలనకు, దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం చెప్పి చంద్రబాబు పాలనకు స్వాగతం పలకాలని టిడిపి మిగతా 2లో

వాలంటరీ వ్యవస్థకు
## టీడీపీ వ్యతిరేకం కాదు
● టీజీ భరత్


మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వాలంటరీ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తమ పార్టీ రాజకీయలు చేసే వాలంటీర్లకు మాత్రమే వ్యతిరేకమన్నారు. రాబోయే మా ఎన్‌డీఏ ప్రభుత్వం వాలంటీర్లకు న్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయించాలని టీజీ భరత్ పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

2014లో చంద్రబాబు సీఎం అయిన తర్వాత రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పుడు మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.4వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

శ్రీశైలం పాదయాత్ర భక్తులతో
## పలకరింపు
5లో

చిరుతపులి దాడిలో గాయపడ్డ
## దస్తగిరి
3లో

పోలీసు తనిఖీలో పట్టుబడ్డ
## రూ.91 లక్షలు
8లో

## వైసీపీది అరాచక పాలన
- డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి
- మద్యం లెక్కలు బయట పెట్టగలరా
- అక్రమ సొమ్ముతో ఓటర్లను కొనాలని చూస్తున్నారు
- టీడీపీతోనే అసలైన సంక్షేమం సాధ్యం
- పోలీసు అధికారులు బుగ్గనకు కొమ్ము కాస్తున్నారు.. వారిపై ఈసికి ఫిర్యాదు చేస్తాం
- బుగ్గనకు ప్రజల్లో తిరిగే దమ్ముందా...


సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** వైకాపా అరాచక పాలనతో రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేరని, ఇసుక, పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరల పెరుగుదలతో పేద మద్యతరగతి కుటుంబాల జీవనం భారంగా మారిందని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని స్థానిక టిడిపి మిగతా 2లో

సూర్య

శుక్రవారం | 05 ఏప్రిల్ 2024

భారతదేశంలో

## రాజధాని లేని రాష్ట్రం ఏపీ : నారా భువనేశ్వరి

(మొదటిపేజీ తరువాయి)





అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారం నిజం గెలివాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అరెస్ట్ సమయంలో గుండెపోటుతో మృతి చెందిన రెండు కుటుంబాలను పరామర్శించారు. డోన్ నియోజక వర్గంలోని బేతంచెర్ల మండలంలోని హెచ్.కొట్టాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పువ్వాడ నాగేశ్వరరావు కుటుంబాన్ని మరియు గోరుమానుకొండ గ్రామంలోని తుపాకుల బాల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అవినీతి చేశారని అక్రమంగా 53 రోజులు జైల్లో నిర్బంధం చేయడం దారుణమని,బాబు నిజాయితీ ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు.చంద్రబాబు అరెస్ట్ సమయంలో ఏనాడు బయటకు రాని మహిళలు ,ప్రజలు రోడ్డు పైకి వచ్చి మద్దతు తెలపడం గొప్ప విషయమని , విదేశాల్లో సైతం ప్రజలు బాబుకు మద్దతు తెలిపారని వారి అందరికి కృతజ్ఞతలు తెలిపారు . వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసులలో ఒక్క ఆదారాన్ని కూడా నిరూపించాలేకపోయిందని అన్నారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలను రైతులను పోలీసులు చాలా వేధింపులకు గురిచేస్తున్నప్పటికి 1600 రోజులు పట్టువిడవకుండా ఉద్యమం చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణ సమయంలో బాబు అనేక మంది విమర్శించినప్పటికి నేటి తెలంగాణ అభివృద్ధిలో బాబు కృషి ఎంతోగానో ఉందని అరెస్ట్ సమయంలో ఐటి ఉద్యోగులు స్వచ్ఛందంగా రోడ్డు పైకి వచ్చి మద్దతు తెలిపారని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ఏపీ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డారని రోజుకు కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోతూ ఎంతో కష్టపడ్డారని అన్నారు. చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలను వైసిపి ప్రభుత్వం కమిషన్ లతో బెదిరించడంతో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లాయని అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ తెలంగాణకు వెళ్లిపోయిందని అన్నారు. టిడిపి అధికారంలో పోలవరం ప్రాజెక్టు 72% పనులు పూర్తి చేసినప్పటికీ ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పోలవరాన్ని నిర్మించలేకపోయిందని ప్రజలు గమనించాలని కోరారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఏపీకి డ్రగ్స్, గంజాయి,కల్తీ మద్యం తాజాగా వైజాగ్ లో 25 టన్నుల డ్రగ్స్ బయటబడ్డ విషయం ప్రజలకు తెలుసని అన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల్లో ఏపీ రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉందని, మూడు రాజధానులు నిర్మిస్తామన్న వైసిపి ఒక్క రాజధాని కూడా నిర్మించ లేకపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలంతా తమ ఓటు ఉందో లేదో చూసుకోవాలని రైతులు మీ భూములు మీ పేరు మీద ఉన్నాయా లేదో చూసుకోవాలని కోరారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వైసిపి నుండి రాష్ట్రాన్ని కాపాడా లంటే ప్రతి ఒక్కరు బాబుకు సహకరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని కోరారు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవన విధానాల్లో అభివృద్ధి మార్పు వస్తుందని మహిళలకు రక్షణతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ , నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, పోలూరు రాఘవ రెడ్డి,పోలూరు వెంకటేశ్వర రెడ్డి, సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు : పార్వతమ్మ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని,రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం అని నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు.గురువారం కర్నూలు నగరం,41వ వార్డు,వీకర్ సెక్షన్ కాలనీ,ఆమె కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని,పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లతో కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని చెప్పారు. 2014లో చంద్రబాబునాయుడు సీఎం అయిన తర్వాత రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000కు పెంచారు. ఏడాదికి రూ.250 పెంపుతో జగన్‌రెడ్డి ఐదేళ్లలో కేవలం రూ. వెయ్యి పెంచారు. ఈ రోజుకి నాలుగు రోజులు అయ్యింది. ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. పింఛన్లు ఇవ్వడం లేదు. ఉద్యోగులకు జీతాలు లేవు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాలతో సానుభూతితో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు.

# ఉగాది మహోత్సవాలకు వేళాయె



క్యూలైన్లో కిక్కిరిసిన భక్తజనం

(మొదటిపేజీ తరువాయి)

వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఈవో డి.పెద్దిరాజు ఆయా విభాగాల అధికారులతో సమావేశమై భక్తులందరికి స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం సంతృప్తికరంగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. కాలిబాట మార్గంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.ఆత్మకూరు వెంకటాపురం అడవి మార్గం గుండా పెచ్చెరువు, భీముని కొలను,కైలాస ద్వారం ద్వారా శ్రీశైల క్షేత్రానికి భక్తులు చేరుకుంటారు,శ్రీశైల దేవస్థానం తోపాటు వీరికి ఆయా ప్రాంతాల్లోని దాతల సహకారంతో అధికారులు త్రాగునీరు,అన్నదానం ఏర్పాట్లు,సేద తీరేందుకు చలువ పందిళ్లు,వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఆయా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిన దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఉత్సవాల ప్రారంభానికి ముందే భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి చేరుకున్నారు. దీంతో ఈవో ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అధికారులకు తగు సూచనలు చేశారు.గురువారం ఆయన అన్న ప్రసాద వితరణను పరిశీలించి భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అన్న ప్రసాద వితరణ జరగాలని,భక్తులతో మర్యాదగా మెలగాలని,అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్న ఈవో పెద్దిరాజు

### నేటితో ముగియనున్న స్వామి వారి స్పర్శ దర్శనం

6వ తేదీ నుండి ప్రారంభం కావున ఉగాది మహోత్సవాల సందర్భంగా ఐదు రోజులపాటు భక్తులందరికీ స్వామివారి దర్శనం భాగ్యం కల్పించడంలో భాగంగా అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామని ఈవో తెలిపారు. భక్తులందరికీ నేటి శుక్రవారం వరకే స్వామివారి స్పర్శ దర్శనానికి అనుమతిస్తామని,ఆ తర్వాత ఉత్సవాలు ప్రారంభం నుండి ముగిసే వరకు అందరికీ అలంకార దర్శనమేనని ఆయన పేర్కొన్నారు.

### శాస్త్రోక్తంగా శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యాలు

ఉగాది మహోత్సవాల నిర్వహణలో శ్రీస్వామి అమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని శాస్త్రోక్తంగా జరగాలని ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులను, స్థానాచార్యులను ఈవో ఆదేశించారు.ఆయా ప్రత్యేక పూజాధికాలు నిర్ధేశించిన సమయానికి అంతా ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

### ఉగాది మహోత్సవాల్లో ముఖ్య కార్యక్రమాలు...

6 న స్వామి అమ్మవార్లకు బృంగి వాహన సేవ,అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం. 7 న కైలాస వాహన సేవ, అమ్మవారికి మహా దుర్గ అలంకారం. 8 న ప్రభోత్సవం,నంది వాహన సేవ, వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశం, అమ్మవారికి మహా సరస్వతి అలంకారం. 9న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, రథోత్సవం, రమావాణి సేవిత రాజరాజేశ్వరి దేవి అలంకారం. 10 న పూర్ణాహుతి ,అశ్వ వాహనసేవ,అమ్మవారికి శ్రీభ్రమరాంబ దేవి నిజాలంకరణ.

## వైసీపీది అరాచక పాలన

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో టిడిపి, బీజేపి, జనసేన సంయుక్తంగా పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మతో కలిసి డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ళ నుంచి వైసిపి ప్రభుత్వం జరిపిన మద్యం అమ్మకాల లెక్కలు బయటపెట్ట గలిగే దమ్ము ఉందా అని సవాలు విసిరారు. సిఎం జగన్ అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ఓటర్లను కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. జగన్ నియంతృత్వానికి కుటుంబంలోని చెల్లెల్లే దూరమైందని ఐదేళ్ళ పాలనలో ఏనాడు జనాల్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ స్థానిక పోలీసు అధికారులు బుగ్గన కొమ్ముకాస్తూ తమ నాయకులను భయపెట్టాలని చూస్తున్నారని, అటువంటి వారిపై తాము ఈసికి ఫిర్యాదు చేస్తామన్నారు. సిద్దం అంటూ వైసిపి పెడుతున్న మీటింగ్లకు హాజరైన జనాలు మాత్రం మీకో దండం అంటూ వెళ్ళిపోతున్నారన్నారు. నియోజకవర్గంలో తమ హయాంలో అభివృద్ధి చేశాం కనుకనే ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్నామని, మంత్రి బుగ్గన నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజల్లో తిరిగే దమ్ముందా అంటూ సవాలు విసిరారు. అసలైన సంక్షేమం టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు పెద్ద కేశవయ్యగౌడ్, ధర్మారం చిన్ననాగిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, మల్లంపల్లె జయన్నయాదవ్, డోన్ మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులుయాదవ్, బీజేపి నాయకులు వడ్డె మహరాజ్, జనసేన నాయకులు బ్రహ్మం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు

## అన్ని చర్యలు తీసుకుంటున్నాం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఫార్మ్-6, 8లను ఏప్రిల్ 16వరకు స్వీకరించి వాటిని ఏప్రిల్ 25వతేదీ నాటికి డిస్పోజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎంసీసీకి సంబంధించి ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించని 32మంది ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏదైనా గుర్తింపు కార్డులను తీసుకొని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఎపిక్ కార్డులకు సంబంధించి ఇప్పటి వరకు 2లక్షల65వేల ప్రింట్ చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్, స్ట్రాంగ్‌రూమ్‌లను రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు అనుమతుల జారీ విషయంలో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పుల్లారెడ్డి, చంద్రహాస్, కోటేశ్వర్లు, నారాయణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా క్రీం స్టోన్ హ్యాండ్ క్రాఫ్ట్

# ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభం



**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో గురువారం యజమానులు కే.శ్రీనివాసులు కే. మద్దమ్మ దామోదర్ల ఆధ్వర్యంలో క్రీం స్టోన్ అండ్ క్రాఫ్ట్ ఐస్ క్రీమ్ పార్లర్ ను రిబ్బన్ కట్ చేసి తమ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లర్లో ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో లభ్యమవుతాయని అన్నారు. అందులో భాగంగా నగరంలో ఎక్కడ దొరకని విధంగా ప్రత్యేకంగా




క్రీమ్ స్కూప్స్, చాక్లెట్ వెండర్స్,వ్యాల్యూ క్రియేషన్స్,షుగర్ ఫ్రీ స్కూప్స్,థిక్ షేక్స్,ఐస్ క్రీమ్ కేక్స్ ఫ్రూప్ట్ ఫ్యామిలీ ప్యాక్ వంటి పదార్థాలను ప్రజలకు అందుబాటు ధరలకు



అందించడం జరుగుతుందని చెప్పారు. వీటితో పాటు మిల్క్ జ్యూస్, కేక్స్ లభిస్తాయని అన్నారు. ఈ అవకాశం కర్నూలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పార్లర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి చేరిక



టీడీపీలో చేరిన వైసీపీ వర్గీయులు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుర్వేసి గ్రామంలో గురువారం నాడు దాదాపు 18 వైసీపీ కుటుంబాలు బాలస్వామి, బాల బోయిన ప్రసాద్, చెన్నయ్య, రాముడు శివ, జంబులు, నడిపి మద్దిలేటి, చిన్న మద్దిలేటి, శివ, సాయి, సంపంగి, నడిపి సుబ్బడు, వెంకటేశ్వర్లు, బాలయ్య కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, దుర్వేసి కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి,పంట రామచంద్రారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ఇప్పటికే చాలా మంది టీడీపీలోకి చేరారని, ఇక పెద్ద ఎత్తున వలస వస్తారని, వారందరికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిడ్జ్ ,వంటగది ధ్వంసం

**-రూ.2లక్షలు ఆస్తి నష్టం -మంటల్లో కాలిపోయిన రూ.22 వేల నగదు**



షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిన ఫ్రిడ్జ్ ,వంట సామాగ్రి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని చింతలచెరువు గ్రామంలో దద్దెడ్డి నరసింహారెడ్డి కి చెందిన ఫ్రిడ్జ్ 22 వేల నగదు వంట సామాగ్రి షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా ధ్వంసం అయ్యాయి.వివరాల మేరకు గురువారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ లో మంటలు చెలరేగి ఫ్రిడ్జ్ కవర్‌లో ఉన్న 22,000 నగదు, విలువైన పత్రాలతో, పాటు వంట సామాగ్రి,వంట గదిలో ఉన్న సామాన్లతో పాటు ఇతర వస్తువులు కాలి బూడిద అయ్యాయి. షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్లో నిప్పులు పొగ ఎక్కువ ఉండడం వల్ల పౌరసరపాలక సంబంధించిన బియ్యం కూడా పూర్తిగా మసిబట్టాయని ఆయన తెలిపారు. వేసవికాలం కావడంతో తాము మిద్దె పైన నిద్రిస్తుండగా తెల్లవారుజామున ఎక్కువ శబ్దం రావడంతో మెలకువ వచ్చి చూసుకునేలోపే వస్తువులన్నీ మంటల పాలయ్యాయి అన్నారు. తాము బయట ఉండడం వల్ల ప్రమాదం తప్పిందని లేకపోతే ఇంటిల్లిపాది ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ మేరకు గ్రామ రెవెన్యూ అధికారి షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిన వస్తువులు తో పాటు పలు డాక్యుమెంట్లు కాలిపోవడం జరిగిందని, నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# చిరుతపులి దాడిలో గాయపడ్డ దస్తగిరి

**చిరుతపులి దాడిలో హెల్పర్‌కు గాయాలు**



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని నంద్యాల – గిద్దలూరు రహదారిలో పచ్చర్ల సమీపంలో నిర్వహిస్తున్న టోల్‌గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న వారిపై చిరుతపులి దాడి చేయడంతో చెక్ పోస్టు హెల్పర్‌కు తీవ్ర గాయాలైనట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. బుధవారం రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తున్న హెల్పర్ దస్తగిరిపై చిరుతపులి దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. ఒక్కసారిగా నల్లమల అడవి నుంచి వచ్చిన చిరుత దాడి చేయడంతో దస్తగిరి గాయపడ్డాడన్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హర్షద్, తోటి సిబ్బంది స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చలమ రేంజర్ ఈశ్వరయ్య విచారణ చేపట్టారు.

# రెండవ వారం నుంచి రోజు విడిచి రోజు నీటి సరఫరా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర ప్రజలకు ఈ నెల రెండవ వారం నుంచి నీటి సరఫరాను రోజు విడిచి రోజు చేయడం జరుగుతుందని నగర కమిషనర్ భార్గవతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల నగరానికి నీటిని సరఫరా చేసే సుంకేసుల రిజర్వాయర్‌లో నీటి నిల్వలు అడుగంటిపోయాయన్నారు. ప్రత్యామ్నయం కోసం 70కిలోమీటర్ల దూరంలో గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి కేసీ కెనాల్ ద్వారా తాగునీటిని సమ్మర్ స్టోరేజీకి తరలి అక్కడి నుంచి అశోక్‌నగర్‌లోని పంప్‌హౌస్ ద్వారా నగర ప్రజలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల సగం నీరు మధ్యలోనే ఇంకిపోతుందని, అందువల్ల కర్నూలు నగరంలోని 52వవార్డులకు ఈ నెల రెండవ వారం నుంచి రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నగర ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకొని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# కేజీ.వందగ్రాముల గంజాయి స్వాధీనం..నిందితులు అరెస్ట్



గంజాయినీ, నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని శ్రీరామనగర్ నందు పట్టణానికి చెందిన నాయకల్లు భరత్, బోయ ఉదయ్ అనే వ్యక్తులు గురువారం గంజాయిని విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు డోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు అర్బన్ ఎస్సై, పోలీసు సిబ్బంది దాడులు చేయగా ఇరువురు నిందితుల నుండి కేజి వంద గ్రామాల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ గంజాయిని పత్తికొండ ప్రాంతంలో ఒక వ్యక్తి వద్ద నుండి తీసుకొని, డోన్ నందు అమ్ముకోవడానికి కేజి వంద గ్రామాల గంజాయిని పంచుకోవడానికి ఉండగా, పోలీసులతో దాడి చేసి, ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి కేజి వంద గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

# నవరత్న పథకాలతోనే పేదలకు మరింత అభివృద్ధి ..వై.బాలనాగిరెడ్డి

**తారాపురం గ్రామంలో శ్రీ గిడ్డాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు**

**ఎన్నికల ప్రచారానికి శ్రీ కారం చుట్టిన వై. బాలనాగిరెడ్డి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన తోమ్మిది నవరత్న పథకాలతోనే పేదలు మరింత అభివృద్ధి చెందారని మంత్రాలయం నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గిడ్డాంజినేయ స్వామిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారా నికి శంఖారావం పూరించారు. అలాగే తారాపురం గ్రామం వైసిపి నాయకులు భీమసేన్ రావుకౌసిక్ఇతర గ్రామ నాయకులు. కార్యకర్తలు కలసి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదల అభివృద్ధి చెందలంటే మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చెసుకొవాలని అలాగే తనను మంత్రాలయం నియోజకవర్గం ఓటర్లు నుంచి 3సార్లు ఓట్లువేసి ఎమ్మెల్యేగా గెలిపించారని అలాగే మరోసారి మంత్రాలయం నుంచి వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినందున 4వ సారి కూడ వై. బాలనాగిరెడ్డికి అలాగే కర్నూలు జిల్లా వైసిపి ఎంపీ అభ్యర్థిగా అభ్యర్థిగా బరిలో నిలిచిన బి.వై.రామయ్యకు ఒక ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అలాగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్ర బాబు నాయుడు మంత్రాలయం టిక్కెట్టు విషయంలో ఎటు తేల్చలేక పోతున్నాడని అన్నారు. అలాగే ప్రతి వైసిపి ఇంటింటికీ వెళ్లి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ వారి యొక్క ఓటును ఫ్యాన్ గుర్తు పై వేయించిటట్లు చూడాలని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల(బీసీల) సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**-ఎం.వెంకట రమేష్ (టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్)**



**పాములపాడు,మేజర్ న్యూస్ :** నంద్యాలజిల్లా,నందికొట్కూరు నియోజకవర్గంలోని,పాములపాడు మండలంలోతెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, అలాగేరాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్‌ల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం.వెంకట రమేష్ ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని 8 సెలూన్ షాపులలో నాయి బ్రాహ్మణులకు భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ వరాల కరపత్రాలు అందజేసి, ఎం.వెంకట రమేష్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎలక్షన్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అలాగే నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి.శబరిని, మరియు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త. జయసూర్య,ను భారీ మెజార్టీతో గెలిపించాలని, తెలుగుదేశం పార్టీకి మన నాయి బ్రాహ్మణులు వెన్నెముకలా పని చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల నాయకుడు లక్ష్మీనారాయణ, వెంకటరమణ, ప్రసాద్, వీర పెద్దన్న, వెంకటేశ్వర్లు,పెద్ద శేషన్న, చిన్నశేషన్న,మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలబండి. అంకన్న, మక్బుల్, రఫీ, తదితర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి 70 కుటుంబాలు



పార్టీలో చేరిన వారితో బీసీ జనార్ధన్ రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు పట్టణం తెలుగుపేటకు చెందిన నాయకులు వైసీపీకి భారీ షాక్ ఇస్తూ కీలక నేతలు టీడీపీలో చేరడం జరిగింది. సుధాకర్, కిట్టు, చిలకన్న, బొజ్జలయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, రమణయ్య, రాంబాబు, రాజారాముడు, శ్రీను, వెంకటేశ్వర్లు, గురుస్వామి, శ్రీకాంత్,మహేష్, రాయుడు, వెంకటయ్య, బాష, మహేంద్ర,శివ, లచ్చి, వేపమాను వెంకటేష్, ప్రవీన్, బాలాజి, నరేష్ కుమార్, చంద్ర, సుంకన్న తదితరులు 70 వైసీపీ కుటుంబాల వైసీపీ నాయకులు , కార్యకర్తలు, సానుభూతి కుటుంబాలు వైసీపీని వీడి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో సైకిల్ చెంతకు చేరారు. ఈ కార్యక్రమంలో బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప తర్వాత ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ ప్రభ్వుం గ్రామాల అభివృద్ధిని తుంగలోకి తొక్కిందని ఆరోపించారు. వేల మంది నిరుద్యోగులు అభివృద్ధి లేక యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం మరియు గౌరవం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు

# జన్మదిన శుభాకాంక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ, జనసేన నాయకులు**

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక డోన్ టిడిపి కార్యాలయం నందు జనసేన యూటూబ్ గణేష్ ,బీజేపి నాయకులు ఆర్మిరామయ్య, దామోదర్‌నాయుడు, వడ్డె మహరాజ్‌లు కోట్ల సుజాతమ్మకు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కోట్ల సుజాతమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపి, జనసేన నాయకులు

# మౌలీశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



మౌలీశ్వర రెడ్డిని పరామర్శిస్తున్న బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, టీడీపీ నాయకులు, బండి మౌలీశ్వర రెడ్డికి 3రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి కాలికి గాయం కావడంతో హాస్పిటల్ నందు చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారి ఇంటికి వెళ్లి మౌలీశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు. టీడీపీ నాయకులు అమర్నాథ రెడ్డి పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో రైల్వే చీఫ్ ఇంజనీర్ పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో సౌత్ సెంట్రల్ రైల్వే ట్రాక్ చీఫ్ ఇంజనీర్ ఆంజనేయరెడ్డి పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేసి అధికారులు శేష వస్త్రంతో, జ్ఞాపికతో సత్కరించారు. వీరి వెంట రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ ఒలంపియాడ్ పాఠశాలలో నూతన భవన సముదాయం ప్రారంభం





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శ్రీ సంకల్ప్ ఒలంపియాడ్ పాఠశాలలో నూతన భవన సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, మధు చిన్న పిల్లల ఆసుపత్రి అధినేత డాక్టర్ జె .రాకేష్ రెడ్డి , ప్రముఖ ఆడిటర్ డాక్టర్ సి.వి రెడ్డి , మధుమణి నర్సింగ్‌హోమ్ అధినేత డాక్టర్ సి. మధుసూదన్ రావు మరియు ఆపుస్మ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి .రమణ రెడ్డి శ్రీశైలం వైఎస్ఆర్సీపీ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సుమారు పాతిక సంవత్సరాలుగా నంద్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు సుధాకర్ దంపతులు శ్రీ శాంతినికేతన్ మరియుసంకల్ప్ ఒలంపియాడ్ స్కూల్స్ ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె.రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా విద్యార్థుల కోసం అన్ని వసతులతో నూతన భవనం నిర్మించి విద్యా సేవ చేయాలనుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహీత డాక్టర్ సి. మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఏ విద్యాసంస్థలైనా గొప్పగా రాణించాలంటే ఎల్లప్పుడూ అప్డేట్‌గా ఉండాలన్నారు. ఆపుస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పి.వి.రమణ రెడ్డి మాట్లాడుతూ, అపారమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, అప్డేటెడ్ కరికులంతో విద్యార్థి లోకానికి ఉన్నత విద్యను అందించాలనే తపన కలిగినసంకల్ప్ విద్యాసంస్థల అధినేత సుధాకర్‌కి తమ సంఘ సహాయ సహకారాలు ఎల్లవేళ అం దిస్తామన్నారు.చివరగా శ్రీసంకల్ప్ ఒలింపి యాడ్ స్కూల్స్ అధినేత సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులసర్వతోముఖ వికాసానికి తాము చేస్తున్న కృషికి నంద్యాల పట్టణంలోని తమ ఐదు బ్రాంచిలే నిదర్శనం అన్నారు. తమ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న తమకు ,పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని, వారిసహకారాలు తమకు ఉన్నంతకాలం నంద్యాల మరియు పరిసర ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం,నిర్విరామంగా కృషి చేస్తూనే ఉంటామన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైసిపి నుండి టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పర్వం

**వైకాపాకు బిగ్ షాక్**
**టిడిపిలోకి మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికే హరికిషన్**



కోట్రికే హరికిషన్‌కు కండువ కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న కోట్ల

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** నియోజకవర్గంలో వైసిపి నుండి టిడిపిలోకి వలసల పర్వం కొనసాగుతోంది. వైసిపి ఆవిర్భావం నుంచి మంత్రి బుగ్గన వెంట నడిచిన వైసిపి సీనియర్ నేత ఆర్యవైశ్య ప్రముఖులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం పట్టణంలోని ఆయన స్వగృహంలో డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ దంపతుల సమక్షంలో కోట్రికే హరికిషన్ పచ్చ కండువా కప్పుకోగా ఆయనతో పాటు పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన దాదాపు 300ల కుటుంబాలు తన అనుచర గణం టిడిపిలోకి చేరిపోయారు. వైసిపి నుండి టిడిపిలో చేరిన వారిలో ఎద్దుపెంట వెంకటేష్, రఘునందన్‌గౌడ్, నాగార్జునరావు, హరీష్, శీను, పృధ్వి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కోట్రికే హరికిషన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పేరుకు మాత్రమే పదవులు ఉన్న ప్రజలకు ఏ మేలు చేయలేకపోయామని, ప్రజాసేవ చేసేందుకు టిడిపిలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణిరాజ్, ఓబులాపురం శేషిరెడ్డి, పెద్దకేశవయ్యగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, చాటకొండ ఓంప్రకాష్, సుదీష్ రాజ్, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు తోట మనోహర్, అలేబాద్ పరమేష్, ఎల్లగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాతా కుటుంబ వివాహ వేడుకలు

**– పలువురు ప్రముఖులు హాజరు**



బైరెడ్డి రాజశేఖరెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న దృశ్యం



గౌరు వెంకటరెడ్డి నూతన వధువరూలను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రంలోని కాతా కుటుంబంలో వివాహ వేడుకలు రోళ్ళపాడు బరక సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో మాజీ కెడీసీసీ ఛైర్మెన్ కాతా అంకిరెడ్డి మనవడు కాతా అభిషేక్‌రెడ్డి రామధీరజల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ యొక్క వివాహ వేడుకకు నందికోట్కురు నియోజకవర్గపు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, అగ్రసేని డెవలపర్స్ అధినేత బీకె సింగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుడ్డా శేషారెడ్డి, మాంద్ర లింగారెడ్డి నందికోట్కురు టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య, సన్నిహితులు ఈ వివాహానికి హాజరయ్యారు. నూతన వధువరూలను ఆశీర్వదించారు. ఈ వివాహానికి మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి తమ్ముడు కాతా మోహన్‌రెడ్డి, కాతా కళ్యాణి ప్రత్యేకంగా ప్రతి ఒక్కరిని స్వాగతం పలికారు. నందికోటుకరు నియోజకవర్గంలోని రాజకీయ ప్రముఖులు దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మెన్‌గా లాజరస్ నియామకం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్‌గా ఎండ్లూరి లాజరస్ నియమితులయ్యారు. గత వారం రోజుల క్రితం రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్‌పర్సన్ సాకే శంకర్ అధ్యక్షతన రాష్ట్ర నూతన కమిటీ, ప్రతిజిల్లాల చైర్మన్ల ఎన్నిక జరిగింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ లాజరస్‌ను నియమించారు. రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బజారన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దానమైయ్యా, రాష్ట్ర కార్యదర్శి కిరణ్‌కుమార్, గోవిందు, పోతురాజును ఎన్నుకున్నారు.గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నియామకపత్రాలు అందజేశారు.



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

# వైసీపీ నుండి టిడిపిలోకి 100 కుటుంబాలు చేరిక



టీడీపీ లో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** రుద్రవరం మండలం ఆర్.కొత్తపల్లె గ్రామానికి చెందిన గంధం విష్ణు వర్ధన్ రెడ్డి, గంధం సురేంద్ర రెడ్డి,బండి వెంకట స్వామి రెడ్డి, పెద్ద నరసింహ రెడ్డి,బండి కేశల్ రెడ్డి,ఎద్దుల వెంకటేశ్వర్లు, గోవిందప్ప మరియు వీరి అనుచరవర్గం 10 కుటుంబాలు గురువారం భూమా విఖ్యత్‌రెడ్డి, భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. అలాగే రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం కి చెందిన పత్తి సత్యనారాయణ, పత్తి బ్రాహ్మయ్య, కల్వటాల ఖాదర్ ఉషన్ ముస్లిం మైనర్టీ నాయకులు మరియు వీరి అనుచర వర్గం 100 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి, భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరినీ భార్గవ రామ్, జగత్ విఖ్యాత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# నాసా పోటీల్లో నారాయణ విద్యార్థిని ప్రతిభ





విద్యార్థిని వరుణ్యను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నేషనల్ ఏరోనాటికల్ స్పేస్ అడ్మిని స్ట్రేషన్(నాసా) 2024 ఏడాదికి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్‌కె సెటిల్‌మెంట్ పోటీల్లో నగరంలోని ఎలుకూరుబంగ్లా నారాయణ పాఠశాల విద్యార్థిని ఎం.వరుణ్య ద్వితీయ స్థానంలో నిలిచిందని స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ తెలిపారు. ఏజీఎం ఆదేశాల మరకు గురువారం ప్రతిభ కనబరచిన విద్యార్థికి పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రం పరిశోధనను అనుసరిస్తూ అంతరిక్షం లోపల పనిచేసే సామర్థ్యాన్ని మెరుగుపరిచే ఆవిష్కరణను ఏ విధంగా పెంపొందించాలి అంశంపై పోటీలు నిర్వహించగా మానవాళి భవిష్యత్తు కార్యచరణ విద్యార్థి ఆలోచనలను పోటీల్లో పొందుపరచి బహుమతి సాధించిందన్నారు. విద్యార్థులలో విద్యతోపాటు సృజనాత్మకతను గుర్తించి వారి ఆలోచనలను మరింత మెరుగుపరిచేలా నారాయణ విద్యా సంస్థ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అన్వర్‌బాష, కో–ఆర్డినేటర్ శ్రీహరి, డీన్ సతీష్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక ప్యాపిలి టిడిపి కార్యాలయం నందు మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల శ్రీనాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, గడ్డం అంకిరెడ్డి, ఖాజాపీరా, రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, చల్లా వీరా, వార్డు మెంబర్ వెంకటేష్, జక్కసానికుంట్ల మహేష్‌యాదవ్, సీబిల్లి రంగన్న, రాజా రవి, చిన్నపూదిళ్ళ భాస్కర్, రామకృష్ణనాయుడు, బాలకృష్ణ, కలచట్ల తిమ్మ నాగేంద్ర, పెద్దపూదిళ్ళ ఓబులేసు, తలారి మహేష్, కలచట్ల మహేంద్ర, జనసేన మదునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమిపై వైసీపీ అసత్యప్రచారాలను తిప్పికొట్టాలి

**– ప్రజలతో మమేకమయ్యేలా కార్యచరణతో ముందుకు వెళ్దాం – ఎన్డీయే సమన్వయ కమిటీ సమావేశం**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కూటమిపై వైసీపీ అసత్యప్రచారాలను తిప్పికొట్టాలని, ప్రజలతో మమేకమయ్యేలా కార్యచరణతో ముందుకు వెళ్దామని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, జనసేన అధ్యక్షుడు సురేష్‌బాబు అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్‌డీఏపక్షాల(టీడీపీ, బీజేపీ, జనసేన) సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూడు పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో పని చేయించుకునేందుకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎన్‌డీఏ పక్షాలన తరపున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఇరువురికి ఓటు వేయాలని ప్రతి ఒక్కరూ ప్రజలకు అర్థమయ్యేలా ఎన్నికల గుర్తులను తెలియజేయాలన్నారు. టీడీపీ నాయ కులు జగదీష్, జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, ముంతాజ్, బీజేపీ నాయకులు ఉపేంద్రకుమార్, సాయిప్రదీప్, సూర్యకుమార్, శ్రీనివాసులు, జనసేన నాయకులు రేఖ, మల్లప్ప, అర్షద్ పాల్గొన్నారు.



## వైసీపీ నుండి టిడిపిలోకి 40 కుటుంబాలు చేరిక


టిడిపిలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఉయ్యాలవాడ మండలం నర్సీపల్లె గ్రామంలో గురువారం పల్లె వెంకటేశ్వర్రెడ్డి, పెద్ద తిమ్మారెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, పూల ఆంజనేయులు, షేక్ అహ్మద్ రఫీ, రాముడు మరియు వీరి అనుచర వర్గం40 కుటుంబాలు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి భూమా అఖిలప్రియ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కూడాల నారాయణరెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పాదయాత్ర భక్తులతో పలకరింపు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర శివారులోని పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల దగ్గర ఉగాది పండుగను పురస్కరించుకొని కర్నూలు జిల్లా జంగం మహేశ్వర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్ర భఖ్తులకు ఫలహారం అందించే కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలను పలుకరిస్తూ శిబిరం వద్దకు చేరుకొని భక్తులను పలుకరించి వారి ప్రయాణ వివరాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు శిబిరంలో ఫలహారాలు అందిస్తూ సేవ చేస్తున్న సంఘం సభ్యులను అభినందించారు.


భక్తులతో మాట్లాడుతున్న ఇంతియాజ్

## చాగలమర్రి కార్యనిర్వహణాధికారిగా ప్రకాశం


ఈఓ గా ప్రకాశం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి కార్యదర్శిగా ప్రకాశం గురువారం బాధ్యతలు చేపట్టారు. బనగానపల్లె మండలం మీరాపురంలో గ్రేడ్ 2 పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే పదోన్నతి పొంది గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి గా పదోన్నతి పై చాగలమర్రి కి బదిలీ అయ్యారు.అందరి సహకారంతో మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తామని,అలాగే పంచాయతీ పరధిలో పారిశుద్ధ్యము మెరుగుకు కృషి, గ్రామంలో మంచినీటియోద్దడి తలెత్తకుండా నీటిని సరఫరా చేస్తామన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడాలని ఆయన వివరించారు.

## ఎంఐఎం నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**– కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి – కాంగ్రెస్ ఇంఛార్జీ నీలకంఠప్ప**


కాంగ్రెస్‌లో చేరిన ఎంఐఎం నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప అధ్యక్షతన ఎంఐఎం నాయకులు జాఫర్ రహీం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జాఫర్ రహీం మాట్లాడుతూ, రాజన్న రాజ్యం రావాలంటే షర్మిలతోనే సాధ్యమని, షర్మిల కాంగ్రెస్‌లో రావడంతో రాజశేఖర్‌రెడ్డి ఆశయం కోసం నిరంతరం కృషి చేస్తామని, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే తమ లక్ష్యమన్నారు. ఆదోనిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయినాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దీలిప్ డోకా, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మారుతి రావు, మాణిక్యరాజు, నిస్సార్ అహ్మద్, పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన చిన్నరాజుపాలెం, జోలాపురం వైసీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండలంలోని చిన్నరాజుపాలెం మరియు జోలాపురం గ్రామాల నుండి వైకాపా కార్యకర్తలు టీడీపీలో చేరారు. చిన్నరాజుపాలెం గ్రామంలోని 30 కుటుంబాలు రామాంజనేయులు , క్రిష్ణా నాయక్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. దూదేకుల హుసేని పోతుగంటి దస్తగిరి, కుమ్మరి మద్దయ్య, రామస్వామి నాయక్, రామూ నాయక్, తిరుపాల్ నాయక్, మద్దిలేటి నాయక్, వడ్డె గోపాల్‌రాజు, శ్రీనివాసులు , వడ్డె మధు, రాజేష్ నాయక్ తదితరులు టీడీపీలో చేరగా జోలాపురం గ్రామం నుండి మీరాపురం బాలక్రిష్ణ, శ్రీరాముల శ్రీనివాసులు, శ్రీరాముల శరత్, చంద్ర, శశిరేఖ, రమేష్‌లతోపాటు 30కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచితస్థానం కల్పిస్తామన్నారు.



# అభివృద్ధిపై శిల్పాకు సవాల్ విసిరిన ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా నంద్యాలకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటన వివరాలు తెలిపారు. 4వ తేదీ రాత్రి ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నారా భువనేశ్వరి బస చేస్తారని తెలిపారు. చంద్రబాబు అరెస్టు వార్త విని మృతి చెందిన కుటుంబాలను 13,34 వార్డులను 5వ తేదీ సందర్శించి కుటుంబాలను పరామర్శిస్తారన్నారు. అనంతరం మహానంది బయలుదేరుతారన్నారు. 6వ తేదీ ఉదయం 10గంటలకు ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మహిళలతో ముఖాముఖి ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం పాణ్యం బయలుదేరుతారని తెలిపారు. అలాగే నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి నంద్యాల టీడీపీ జిల్లా కార్యదర్శి ఫిరోజ్ అభివృద్ధిపై సవాలు విసిరారు. నంద్యాలలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైయస్సార్‌సీపీ ఐదేళ్లు అభివృద్ధి చేయలేదన్నారు. ఇన్ని రోజులు నంద్యాల ప్రజలను విస్మరించి ఎన్నికలు వచ్చిన తరుణంలో నంద్యాల ప్రజలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం , తెలుగుదేశం అంటే అభివృద్ధి అని తెలిపారు. ఫరూక్ హయాంలో ఎన్నో రోడ్లను కాలువలను వాటర్ ట్యాంకులను అనేక సౌకర్యాలు కల్పించామని మీరేం కల్పించారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. వైయస్సార్‌సీపీ నాయకులు చెప్పే అబద్ధాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని 2024 మే 13న వాటన్నింటికి ఓటుతో సమాధానం చెబుతారన్నారు. నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్‌ను భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

# రూ.21కోట్లతో సంక్షేమ అభివృద్ధి పనులు చేశాం


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు మూలసాగరంలో కౌన్సిలర్ అనురాధ, వార్డు ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి మంచి చేసిన వారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పేద ప్రజలకు మంచి చేస్తే తెలుగుదేశం నాయకులకు ఎందుకు అంత కడుపుమంట అన్నారు. 25సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలపై తెలుగుదేశం నాయకులు కోర్టులకు వెళ్తున్నారు. నంద్యాలలో పేద ప్రజలకు ఒక్క మంచి పనైనా తెలుగుదేశం నాయకులు చేశారా పదవులు అడ్డుపెట్టుకుని స్థలాలు ఆక్రమించిన ఘనత తెలుగుదేశం నాయకులది అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ తొలగిస్తారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, శశికళారెడ్డి, దేశం సులోచన, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, దాల్‌మిల్ అమీర్, వెంకట సుబ్బయ్య, పుల్లమ్మ, వెగల్‌రెడ్డి, పున్నా శేషయ్య, ప్రసాద్,శ్రీను,బషీర్, రఫి, పాల్గొన్నారు.

# చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం..

**అమ్మను గెలిపించుకుందాం..**

**నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** అమ్మను గెలిపించుకొని, కీశే చెరుకులపాడు నారాయణరెడ్డి కళలు గన్న ఆశయాలను కొనసాగించేందుకు ప్రజలు అండగా నిలవాలని నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డు నందు కీశే చెరుకులపాడు నారాయణరెడ్డి, పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మల తనయుడు నియోజకవర్గ యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. అనంతరం కంగాటి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే ఒక్క వైకాపా పాలనలోనే సాధ్యపడిందని, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ నాయకత్వంలో నియోజకవర్గం దశాబ్దాలుగా జరగని అభివృద్ధి కేవలం ఐదేళ్ళ కాలంలోనే జరిగిందన్నారు. వైకాపా పాలనలో ఇంటింటికి తిరిగి పింఛన్‌దారులకు నేరుగా వారి చేతికి అందిస్తున్న వాలంటీర్లపై నారా చంద్రబాబునాయుడు విషం చిమ్ముతూ, వారి సేవలను నేడు నిలిపివేసేందుకు కుట్రలు పన్ని, రాష్ట్రంలోని ఎందరో అవ్వతాతల ఉసురు కొట్టుకుంటున్నారన్నారు. మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలో కంగాటి శ్రీదేవమ్మను, రాష్ట్రంలో వైకాపాను గెలిపించుకొని మరోమారు సిఎంగా జగన్‌ను, పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవమ్మను గెలిపించుకోవడాడినికి సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆవుల భారతి, సర్పంచ్ ముత్యాల శైలజ, వైకాపా మండల నాయకులు శ్రీరామ్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, గట్టు ఆరీఫ్, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, నాయకంటి కృష్ణవేణి, ముత్యాల దేవమ్మ, రాధాకృష్ణారెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, బొమ్మిరెడ్డిపల్లె మధుసూదన్‌రెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బొమ్మన రఘురెడ్డి, అనీల్‌రెడ్డి, నాయకంటి రాజు, వార్డు మెంబర్ మధు, సిద్దయ్య, రహిమాన్, ఎల్లకృష్ణ, గోవర్ధనగిరి రంగన్న, కార్యకర్తలు,వార్డునాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు హారతిస్తున్న మహిళ

# జగన్ రాక్షసపాలన పోవాలి..చంద్రబాబు పాలన రావాలి


వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జగన్ రాక్షసపాలన అంతం కావాలని..చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్ర ప్రజల జీవితాలు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలో 28వ వార్డు వైసీపీ నాయకులు జానీ ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైరెడ్డి, ఫరూక్‌ల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పేద ప్రజలకు ఇంటి స్థలం, పక్కా గృహం అందాలంటే నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేగా ఫరూక్‌ను గెలిపించుకోవాలని కోరారు. జగన్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని ప్రజల ఆస్తులకు రక్షణలేదని ఈ దోపిడీపాలన పోవాలని పిలుపునిచ్చారు. ఫరూక్ మాట్లాడుతూ వందలాది మంది వైసీపీని వీడి టీడీపీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలో చేరిన జానీతో పాటు అందరికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.


హాజరైన మహిళలు

సూర్య

శుక్రవారం | 05 ఏప్రిల్ 2024

# శ్రీశైలంలో పసుపు జెండా ఎగురవేస్తాం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
- వైసీపీ నుండి టీడీపీలో చేరిన ఈర్నపాడుకు చెందిన 100 కుటుంబాలు
- రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ భ్రష్టుపట్టించిన జగన్
- శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధికే దిక్కులేదు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో అటు రాష్ట్రంలో ఇటు శ్రీశైలం నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరవేస్తామని శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో వైసీపీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు టీడీపీ పార్టిలో చేరాయి. అంతకంటే ముందు గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బుడ్డాను టీడీపీ నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సిద్ధం ప్రతాప్‌రెడ్డి, అన్యం శంకర్‌రెడ్డి, చింతకుంట శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, సోముల వీరనారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో బుడ్డా సమక్షంలో 70 కి పైగా కుటుంబాలతో పాటు ఎస్సీ కాలనీకి చెందిన మరో 30 కుటుంబాలు టీడీపీ పార్టిలో చేరాయి. ఈ సందర్భంగా బుడ్డా పార్టి కండువాను వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భ్రష్టుపట్టించాడన్నారు. అభివృద్ధిలేని రాష్ట్రంగా నిలిపి అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని దివాల తీసే పరిస్థితికి తీసుకొచ్చాడన్నారు. రాష్ట్రంలో ఈవిధంగా పాలన ఉంటే మన నియోజక వర్గంలో ఎమ్మెల్యే వారి అనుచరుల దౌర్జన్యాలు, అక్రమ కేసులు అక్రమ ఇసుక రవాణా చేస్తు దండుకున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో ఎమ్మెల్యే నిరూపించాలన్నారు. వెలుగోడు రిజర్వాయరు కింద నాలుగేళ్ళుగా రెండో కారుకు పంట ఇవ్వలేని వైసీపీ ఎమ్మెల్యేను ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలలో మార్పు మొదలైందని వైసీపీని నమ్మి పరిస్థితులలో ప్రజలు లేరని కూటమి విజయం తథ్యం అని ఆయన అన్నారు. గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయిపోతున్నాయని అది చూసి ఓర్వలేక ఎమ్మెల్యే అబద్దాల ప్రచారం చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి నిరుద్యోగుల ఉద్యోగ కల్పన నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వరెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, జాకీర్‌ఖాన్, ఈర్నపాడు టీడీపీ నాయకుడు పిట్టం రామకృష్ణారెడ్డి, మహరాజు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, భూపాల్‌రెడ్డి, సుబ్బకృష్ణారెడ్డి, వరద కాశన్న, వెంగళరెడ్డిపేట శ్రీను, లాయర్ కృష్ణారెడ్డి, లింగాపురం కృష్ణారెడ్డి, షఫి, హేమ సుందర్‌రెడ్డి, మద్దిగారి భూపాల్, శింగవరం సుబ్బయ్య, బుల్లెట్ రాఘవరెడ్డి, మురళీరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ పార్టిలో చేరిన ఈర్నపాడు వైసీపీ నాయకులు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

కళాకారులకు, కళా ప్రదర్శనలకు

## ఎన్నికల కోడ్ మినహాయించాలి

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** కళాకారులకు కళా ప్రదర్శనలకు ఎన్నికల కోడ్ మినహాయించాలని అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దాదా బడేషా వలి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, చెక్కభజన, రంగస్థల జానపద కళాకారుల కళా రూపాల ప్రదర్శనలకు ఎన్నికల అధికారులు, పోలీసులు కళా ప్రదర్శనలకు ఎన్నికల కోడ్ మినహాయించాలన్నారు. ఎన్నికల నియామవళి పేరుతో ఇబ్బంది పెట్ట వద్దని కళాకారులకు మినహాయింపు ఇవ్వాలని, పత్తికొండ నియోజకవర్గ ఎన్నికల అధికారులకు, పోలీసులకు వారు విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చందోలి మద్దిలేటి, కమిటీ మెంబర్లు పెండేకల్లు ఫోటో ఖాసీం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దాదా బడేషా వలి

## కర్నాటక భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ


కర్నాటక భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఖాకి చొక్కా వెనక కరుకైన గుండెలో మానవత్వం కూడా దాగి ఉందని నిరూపిస్తు, మానవ సేవయే మాధవ సేవగా భావించి శ్రీశైల భ్రమరాంభ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్లే భక్తులకు డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు నాగభూషణ్, లక్ష్మినారాయణ, ఎస్ఐ నారాయణ రెడ్డిలు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గురువారం మండుటెండలను సైతం లెక్కచేయకుండా అత్యంత భక్తి శ్రద్దలతో తమ ఆడపడుచు భ్రమరాంబికను, అల్లుడు మల్లికార్జున స్వామి వార్లను ఉగాది పండుగకు ఆహ్వానించేందుకు చీరసారెతో వేలాదిగా కన్నడ భక్తులు పాదయాత్రగా వెళ్తున్నారు. పోలీసు అధికారులు పాదయాత్రికులకు తమవంతు సహాయంగా 1000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేలాదిగా భక్తులు పాదయాత్రగా వెళ్లుండడంతో ఆత్మకూరు కన్నడ భక్తులతో కిక్కిరిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా , ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు. దారి మధ్యలో ఎలాంటి సమస్యలు వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తమవంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పోలీసు అధికారులు కర్నాటక భక్తులకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 35 వ వార్డులోపాణ్యం ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకుందాం అని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 35 వ వార్డు కార్పొరేటర్ సాపూరి మాధురి అర్బన్ లోని పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

## ఆలూరులో టీడీపీ జెండా ఎగురవేస్తాం

- ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బైలు పత్తికొండ గ్రామంలో టీడీపీ నాయకులు రమణయ్య కొడుకు సురేష్ వివాహ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గోవిందు, కృష్ణమోహన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడుకు స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి వీరభద్రగౌడు మాట్లాడుతూ, గడిచిన ఐదేళ్లలో చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలు రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, అఖండ మెజార్టీ టీడీపీ కట్ట పెట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. పింఛన్లు పంపిణీ ఇవ్వడానికి చేతకాక టీడీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తూ, పింఛన్ లబ్దిదారులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, లబ్దిదారులు జగన్ చర్యలను గమనించాలని కోరారు. ఎన్నికల ముందు జగన్ రెడ్డి చెప్పిన మాయమాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ బొజ్జమ్మ, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, పారిశ్రామిక వేత్త మోహన్ ప్రసాద్, తిమ్మన్న, సంజన్న, సుదర్శన్ యాదవ్, శేషిరెడ్డి, ఈరన్న చారి, రాఘవేంద్ర, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


నూతన వధూవరులను ఆశీర్వాదిస్తున్న వీరభద్రగౌడు

## ఇంటి, నీటి పన్నును సకాలంగా చెల్లించండి


ఇంటి పన్ను రసీదును అందిస్తున్న కార్యాదర్శి,సర్పంచ్ తనయుడు

**హోళగుంద, మేజర్‌న్యూస్ :** ఇంటి పన్ను నీటి పన్నును సకాలంగా చెల్లించి గ్రామ పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలను గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతి,గ్రామ కార్యాదర్శి బి.రాజశేఖర్‌గౌడ కోరారు.మేజర్‌గ్రామంలో ఇప్పటికే 60 శాతం వరకు ఇంటి పన్ను,నీటి పన్ను వసూల్ అయినట్లు తెలిపారు.ఈ నెలాఖరిలోగా వంద శాతం పూర్తి కావాలన్నారు .అందుకు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. రథచక్రాల సిబ్బంది గ్రామంలో పనిచెయాలన్నా,గ్రామాభివృద్ధి కావాలన్న ప్రజలు సహకరించి సకాలంలో పన్ను కట్టాలన్నారు. పన్ను కట్టిన వారికి వెంటనే రసీదును అందజేస్తున్నారు.ఈ కార్యాక్రమంలో పంచాయితీ సిబ్బమది చాకలి వెంకటేశ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కావాలంటే మళ్ళీ జగన్నే ఆశీర్వదించండి

- శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో దాదాపు 50 కుటుంబాలకు పైగా వైసీపీ పార్టిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా వారికి కండువా వేసి పార్టిలోకి ఆహ్వానించారు. అనంతగరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హత ఉన్న ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించమన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల రూపురేఖలను మార్చి అభివృద్ధి అంటే చేసి చూపించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రం, నియోజకవర్గ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. పార్టిలో చేరినవారిలో లింగాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రమణ, మౌళాలి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ దేరెడ్డి సంజీవరెడ్డి, కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోధనం సర్పంచ్ బారెడ్డి భాస్కరరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


శిల్పా సమక్షంలో వైసీపీ పార్టిలో చేరిన లింగాపురం నాయకులు

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**-శ్రీశైలం ప్రాజెక్టు సీఐ రమేష్‌కుమార్**



మాట్లాడుతున్న సీఐ రమేష్‌కుమార్

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నేపథ్యంలో అమలులో ఎన్నికల నియమావళిని శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ,లింగాలగట్టు గ్రామంలో ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సీఐ రమేష్ కుమార్ హెచ్చరించారు.గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తప్పుడు సమాచారాన్ని గానీ,కుల,మత విభేదాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా ద్వారా పోస్టు పెట్టిన,అసత్య ప్రచారాలను సృష్టించిన,తప్పుడు కథనాలను ప్రచురించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేలా,శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములై పోలీసులకు సహకరించాలన్నారు.

# ప్రతి గడపకు తెలుగుదేశం



ప్రజలతో మాట్లాడుతున్న దస్తగిరి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామ పంచాయతీలో నియోజకవర్గ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెలేయ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గురువారం ప్రతి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వార్డులో పర్యటించిన బొగ్గుల దస్తగిరి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మన పాలనలో అన్ని సమస్యలను మనమే పరిష్కరించుకుందామన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆకెపోగు జయన్న, ఎంపీటీసీ మద్దిలేటి, మాజీ సర్పంచ్ శ్రీను, మాజీ ఎంపీటీసీ మాదన్న, ఉప సర్పంచ్ చాంద్‌బాష, తెలుగు యూత్ అధ్యక్షుడు పెరపోగు రాజు, గొల్ల వెంకటేష్, కిరణ్, వనుములయ్య, ఎల్లక్రిష్ణ, యేసు, రత్నం, వెంకటేష్, క్రిష్ణ, మోహన్, యూసుఫ్, చిన్నమద్దిలేటి, కుమార్, రంగస్వామి, గౌడ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, సురేంద్ర, ఆసుర్‌ఖాన్, జమల్‌అహ్మద్, రియాజ్‌ఖాన్, మలేఖాన్, అన్వర్‌బాష, షేక్షావలి, మున్నా పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రోళ్ళపాడుతాండలో గురువారం భక్తిశ్రద్ధలతో మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్టను వేదపండితులు నిర్వహించారు. గత మూడురోజుల నుంచి ప్రముఖ వేదపండితులు బిల్డెన్‌స్వామి ఆధ్వర్యంలో బ్రాహ్మణులు వివిధ రకాల హోమాలు, పూజాలు, యాగాలు చేశారు. మారెమ్మ దేవత విగ్రహానికి, బొడ్డురాయి, నాగదేవతలను ప్రతిష్టించారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. తమ గ్రామ సమీపంలోని గిరిజనుల కోరిక మేరకు తన సొంత నిధులు రూ.20లక్షలు ఖర్చు చేసి మారెమ్మ దేవత ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేసినట్లు కడమకుంట్ల అమర్నాథ్‌రెడ్డి తెలిపారు.

# కౌలు భూముల బహిరంగ వేలం



బహిరంగ వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో వెలసిన నాగేశ్వర వీరభద్రస్వామి, మాధవ ఆంజనేయస్వామి దేవస్థానం, లొద్దిపల్లె శ్రీ ఆంజనేయస్వామి దేవస్థారం భూములు కౌలుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. గత సంవత్సరం నాగేశ్వర వీరభద్రస్వామి భూములు రూ.3,36,400లు పలుకగా ఈ ఏడాది రూ.4,03,200లు పలికింది. మాధవస్వామి ఆలయ భూములకు గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.25వేలు, లొద్దిపల్లె శ్రీ ఆంజనేయస్వామి భూములకు రూ.8,700లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో సీతారామిరెడ్డి తెలిపారు. మూడు ఆలయాలకు గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.73,500 ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. ఈ వేలం పాటల్లో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలతో సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మేజర్ గ్రామ పంచాయితీ పరధిలోని 1 నుండి 4 గ్రామ సచివాలయాల్లో వృద్దులకు,వితంతులకు,వికలాంగులకు అన్ని సౌకర్యాలను కల్పించి ఫించన్ పంపిణిని చేస్తున్నట్లు గ్రామ కార్యాదర్శి బి.రాజశేఖర్‌గౌడ గురవారం మేజర్‌న్యూస్‌కు తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 1 నుండి 4 గ్రామ సచివాలయాల ముందు షామియాన్లు వేసి ఫించన్‌ధారులు కూర్చోడానికి కుర్చిలు వేసి,మంచినీటి సౌకర్యం కల్పించి సచివాయ ఉద్యోగుల ద్వారా సకాలంగా ఫించన్లు పంపిణి చేశామన్నారు.ఎండ కాలం కావడంతో ఉదయం సాయంత్రం వేళలో సచివాయాలకు వచ్చి ఫించన్‌లను తీసుకెళ్ళాని గ్రామంలో దండోర వేయించాం,మైక్‌ద్వారా తెలియజేశామన్నారు.6వ తేదికి పంపిణి లక్ష్యంను పూర్తీ చేస్తామన్నారు.ఫించన్ కోసం ఎవ్వరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. నడవలేని వృద్దులకు,వికలాంగులకు వారి ఇంటి వద్దనే ఫించన్‌ను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.

# మంచి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ వైపు నిలబడండి



పెద్దకొట్టాల గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో మంచి చేసిన మీ బిడ్డ జగనన్నకు నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డికి అండగా నిలవాలని మీ అందరి చల్లని ఆశీర్వాదాలు అందించాలని కోరారు. గురువారం నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో వైసీపీ నాయకుడు శీలం శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో శిల్పాప రవిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో మూడేళ్ల కాలంలో పెద్దకొట్టాల గ్రామంలో కోటి 70లక్షల అభివృద్ధి పనులను చేపట్టామని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేపడతామని తెలిపారు. పట్టణాలలో మాదిరిగానే గ్రామాల్లో పార్కుల నిర్మాణం చేపట్టేందుకు అలాగే గ్రామంలోని వాల్మీకి దేవాలయం కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తామని హామీనిచ్చారు. గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, నాడునేడు ద్వారా పాఠశాలల నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలు, తాగునీటి సరఫరాకు రూ.87లక్షల వ్యయంతో నీటి సమస్య పరిష్కారం, జగనన్న ఇళ్ళ నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించామని అలాగే మౌళిక సదుపాయాలు, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఇంతమంచి చేసిన మీ బిడ్డ జగ నన్నను, నంద్యాల ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేస్తున్న తమను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు మోసం చేశారని ఇక ప్రజలు నాలుగోసారి మోసం పోయేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల బాగోగులు తెలుసుకున్నామని, సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజా సేవలను సులభతరం చేశామన్నారు. చంద్రబాబు పేదలపై వివక్ష చూపారని ప్రజలు గ్రహించాలని తెలిపారు. రాష్ట్రంలో మీ బిడ్డ జగనన్న చేస్తున్న మంచి పనుల దృష్ట్యా ఎన్నికల్లో ఢీ కొట్టడానికి అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఏకమై రావడాన్ని గ్రహించాలని, మంచి చేసిన జగనన్న ఎంత బలవంతుడో అర్థం అవుతుందన్నారు. వీరి ప్రయత్నాలను అందరమూ కలిసి చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రవికుమార్‌రెడ్డి,చ శివారెడ్డి, రాయపురెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటరాముడు, నంది నాగేశ్వరరావు, బోరెడ్డి సర్వేశ్వర్‌రెడ్డి, శీలం బ్రదర్స్, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, శశికళరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధికి బాటలు వేస్తా

- **వైసీపీ ఇంఛార్జీ విరుపాక్షి**
- **గూళ్యం గ్రామంలో 500 కుటుంబాలు టిడిపి నుండి వైసిపి లోకి చేరిక**
- **కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విరుపాక్షి**





**ఆలూరు, హాలహర్వి, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని అభివృద్ధి కి బాటలు వేస్తానని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు.గురువారం హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో టిడిపికి చెందిన కురువ కులస్తులు వీరేశప్ప,కుమార్,ఎం ఆర్పీఎస్ నాయకులు యల్లప్పతో పాటు 500 మంది వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి ఆధ్వర్యంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాలహర్వి మండలం గూళ్యం గ్రామం అంటే జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉన్న గ్రామం అని దాదాపు 7వేల ఓటర్లు ఉన్న గ్రామంలో 500 కుటుంబాలు టిడిపి నుండి వైసిపి లోకి చేరడం ఎంతో సంతోషదాయకమని అన్నారు.ఎన్నో ఏళ్లుగా టిడిపి లో ఉన్నా వారికి న్యాయం జరగలేదని గ్రామంలో టిడిపి కాళీ అయ్యిందని అన్నారు.జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలుతో పాటు అమ్మ ఒడి,ఆసరా,చేయూత పథకాలతో పాటు ప్రతి ఇంటికి ఒకటో తేది వచ్చిందంటే పెన్షన్ ఉదయం ఆరు గంటలకే అందించారని కానీ ఇప్పుడు పరిస్థితి లేదని చంద్రబాబు పెన్షన్ అందించకుండా వాలంటీర్లను అడ్డుకున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు కచ్చితంగా గెలుస్తామని అన్నారు.ఆలూరు నుండి జగనన్న కు మొదటి విజయం అందిస్తామని అన్నారు.గత ఐదేళ్లలో గత పాలకులు అభివృద్ధి మరచి సొంత కుటుంబాలకు న్యాయం చేసుకున్నారని అటువంటి వారిని జిల్లా హద్దులు దాటించి పార్టీనుండి తొలగించారని అన్నారు.గూళ్యం గ్రామానికి దగ్గరలో వేదావతి నది పారుతున్నా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేదావతి ప్రాజెక్టు నిర్మించి హాలహర్వి మండలం ను సస్యశ్యామలం చేస్తామని అన్నారు.సామాన్య పేద కుటుంబంలో రైతు బిడ్డగా జన్మించిన తనకు జగనన్న ఇంత పెద్ద అవకాశం ఇస్తారని కలలో ఊహించలేదని కోట్లు ఇస్తామన్న పేదవాడికి ఆలూరు టికెట్ కేటాయించారని అన్నారు.అంతకుముందు గూళ్యం గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గాదిలింగప్ప తాత ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మహిళా నాయకురాలు సౌమ్య రెడ్డి,నాయకులు కొనంకి జనార్ధన్ నాయుడు,సొసైటీ చైర్మన్ హార్దగేరి శ్రీనివాసులు, హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, ఇందు శేఖర్ రెడ్డి, నాగప్పు, లోకనాథ్, ఓబులేసు, బజారప్పు, రామాంజనేయులు, నాగేష్, రాఘవేంద్ర రెడ్డి, తిప్పారెడ్డి, దిబ్బలింగ,గాదిలింగలు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది ఉమ్మడి కుటుంబం

**– ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు మీ జీ తెలుగులో!**




లోగో

**కర్నూలు మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైవిధ్యమైన కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ ఛానెల్ జీ తెలుగు. ప్రతిరోజు ఆసక్తికరమైన సీరియల్స్, వారంతాల్లో సరికొత్త సినిమాలతోపాటు పండుగలకు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుల్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిధిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ ఉత్సవం ఫ్యామిటలీ స్టార్‌తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6గంటలకు మీ జీ తెలుగులో! నూతన సంవత్సరాది ఉగాది పండుగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమం లో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిధిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసి స్కిట్ ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేస్తుంది. సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్‌దేవరకొండ నటించిన తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను ప్రదర్శించారు. జీ తెలుగు నటీ నటులు, ప్రముఖ సినీ తారాలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషాచావ్లా, దీప్తిమన్నె, అనిల్ వంటల పోటీల్లో పాల్గొన్నారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాన్ని మీరూ తప్పక చూడండి.

సూర్య

శుక్రవారం | 05 ఏప్రిల్ 2024

# వందశాతం పెన్షన్ పంపిణీ పూర్తి కావాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పెన్షన్ పంపిణీ వందశాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. ఒక వేళ పెన్షన్‌దారులు ఊర్లో లేని పరిస్థితులు ఉంటే తప్ప పూర్తిస్థాయిలో పెన్షన్ పంపిణీ 5వతేదీలోపు పూర్తి కావాలన్నారు. గురువారం పెన్షన్ పంపిణీ, ఉపాధి హామీ పనుల అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 4వతేదీ ఉదయం 8గంటల నాటికి 48శాతం పెన్షన్ పంపిణీ పూర్తయిందన్నారు. 13మండలాలు, అర్బన్ ప్రాంతాఓల్ల జిల్లా యావరేజ్ కంటే ఎక్కువ శాతం పంపిణీ చేశారన్నారు. 15మండలాలు మాత్రం జిల్లా యావరేజ్ కంటే తక్కువ శాతం పంపిణీ చేశారన్నారు. పెద్దకడుబూరు, క్రిష్ణగిరి, నందవరం, మద్దికెర, వెల్దుర్తి, సి.బెళగల్‌మండలాలు 40శాతం కంటే తక్కువ చేశారని, ఎందుకు తక్కువ చేశారని సంబంధిత మండలాల ఎంపీడీవోలను కలెక్టర్ ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

# పోలీసు తనిఖీలో పట్టుబడ్డ రూ.91లక్షలు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని చెక్‌పోస్టుల్లో విజిబుల్ పోలీసింగ్‌లో జిల్లాస్థాయి అధికారులు మరియు సాయుధ కేంద్ర బలగాలతో నిరంతరం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారంనాడు తెల్లవారుజామున బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామం వద్ద బనగానపల్లె సి.ఐ సుబ్బారావు మరియు ఎఫ్ఎస్‌టి టీమ్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా బెంగులూరు నుండి బనగానపల్లెవైపు వస్తున్న లారీలో రూ.91లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సరైన బిల్లులు లేకపోవడంతో డ్రైవర్ సయ్యద్ మహబూబ్‌ను అదుపులోకి తీసుకున్నారు.



పట్టుబడ్డ నగదుతో సి.ఐ

# ఎన్నికను సజావుగా జరపడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికను సజావుగా జరపడానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు.గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్నికల టీం పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆళ్లగడ్డ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మల్లికార్జున్రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల నామినేషన్లు, స్క్రూటీని,విత్ డ్రాయల్, ఈవీఎంల పనితీరు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఎన్నికల వ్యయం, ఎఫ్ఎస్టి టీం, ఈఎంసి టీమ్ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఎఫ్ఎస్టి ఎలా పనిచేస్తుందో పరిశీలించారు.అనంతరం పోలీసు అధికారులతో చర్చించి ఎన్నికల వ్యయంపై కఠిన చర్యలు ఎలా తీసుకోవాలన్న అంశంపై సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగదును స్వాధీనం చేసుకునే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులకు అనేక సూచనలు అందించారు. సామాన్య ప్రజలు ఈ ఎన్నికల్లో భారీగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిక సజావుగా నిర్వహించడానికి పోలీసులు ప్రజల సహకారం.. రాజకీయ పార్టీల సహకారం తీసుకోవాల న్నారు. త్వరలోనే రాజకీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నియమావళిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ సహాయ ఎన్నిక అధికారి షేక్.నజీర్‌అహ్మద్,డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దిన్, సిఐలు హనుమంతు నాయక్, రమేష్ బాబు, అన్ని మండలాల తసిల్దారులు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, డిప్యూటీ తసిల్దారులు రాజీవ్ రెడ్డి, రవీంద్ర ప్రసాద్, ట్రైని డిఎస్పి దితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు

# ముస్లింలకు మేలు చేసింది ఒక్క టీడీపీనే..కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని ముస్లిలందరికీ అన్ని విధాల మేలు చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీనేనని కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 6వ వార్డు గడ్డ ప్రాంతంలో జనసేన కర్నూలు ఇంఛార్జీ అర్షద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు, జనసేన పొలిట్ బ్యూరో సభ్యులు అర్షాంఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింలకు పెద్ద పీట వేసిందన్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశామన్నారు. మసీదుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని.. ఈ ఐదేళ్ల పాలనలో మసీదులకు వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. 2018లో కర్నూలులో ఇస్తేమా నిర్వహించినప్పుడు రూ.10 కోట్లను టీడీపీ ఇచ్చిందని గుర్తు చేశారు. ముస్లింలకు రంజాన్ తోఫాను ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలన్నీ టీడీపీ,బీజేపీ పొత్తులో ఉన్నప్పుడే జరిగాయన్నారు. కేవలం ఎన్నికల ముందు బీజేపీతో టీడీపీపొత్తు ఉందని, టీడీపీని గెలిపిస్తే ముస్లింలు నష్టపోతున్నారని అసత్య ప్రచారాలు చేసే వైసీపీ నేతల వ్యాఖ్యలు నమ్మొద్దని ముస్లిం సోదర, సోదరమణీలకు విజ్ఞప్తి చేశారు. సీఏఏ బిల్లుకు వైసీపీ పార్లమెంట్‌లో మద్దతు తెలపడమే కాకుండా.. రాష్ట్రంలో నోటిఫికేషన్ సైతం తెచ్చిందన్నారు. మంచి పనులు చేస్తున్న తెలుగుదేశం పార్టీపై నిందలు వేయడం సబబు కాదన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా గడ్డ ప్రాంతంలో ప్రజలు అందరూ తనకు మద్దతు తెలపాలని కోరారు. తమ దగ్గర అన్ని కులమతాల వారు పనిచేస్తున్నప్పుడు ఎన్నికల సమయంలో తమను ఎందుకు వేరు చేసి చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాష, నగర మైనార్టీ కమిటీ అధ్యక్షుడు హమీద్, నాయకులు మహబూబ్ బాష, ఇబ్రహీం, బూత్ ఇంఛార్జీలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.జీ భరత్

# పురాతన ఆచారానికే ప్రాధాన్యం..!

- పాదయాత్ర సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న కర్ణాటక,మహారాష్ట్ర భక్తులు
- భ్రమరాంబాదేవికి సారెతో వందల కిలోమీటర్లు కాలినడకన శ్రీశైలానికి
- రథోత్సవం తరువాతనే తిరుగు ప్రయాణం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఈనెల 6 నుండి ప్రారంభం కానున్న ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రం మరో కర్ణాటకను తలపిస్తోంది. కన్నడిగులు శ్రీభ్రమరాంబాదేవిని ఆడపడుచుగా, ఇల వేల్పుగా మల్లికార్జున స్వామివారిని భావించి ఉగాది పర్వదినాన వారిని దర్శించు కునేందుకు వందలాది కిలో మీటర్లలో పాదయాత్ర చేపట్టి శ్రీశైల క్షేత్రం చేరుకోవడం ఆనవాయితీ. ప్రాదయాత్ర ప్రారంభం మొదలు తిరిగి గ్రామాలకు చేరు కునే వరకూ కర్ణాటక, మహా రాష్ట్ర భక్తులు అనాదిగా వస్తున్న తమ పురాతన ఆచారాలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.



కావడితో కాలినడకన వెళ్తున్న భక్తులు

**వాహనాలు అందు బాటులో ఉన్నా పాదయాత్రకే ప్రాధాన్యత :** గతంలో రవాణా మార్గం లేని రోజుల్లో కేవలం ఎక్కడికి వెళ్లాలన్నా కాలినడకనే వెళ్లేవారు. కన్నడిగులు తమ ఆడవడుచుగా భావించే భ్రమరాంబాదేవిని దర్శించుకుని, సారెను సమర్పించేందుకు సైతం కొన్ని శతాబ్దాల క్రితం నుంచి పాదయాత్రగా శ్రీశైలానికి చేరుకునేవారు.ప్రస్తుతం వాహనాలు వచ్చినా, కాలం మారినా కన్నడిగులు మాత్రం నేటికీ పాదయాత్రగానే శ్రీశైలం చేరుకునే ఆచారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. మండుటెండలు, కాళ్లకు బొబ్బలెక్కినా,పగుళ్లొచ్చినా,నడవలేకపోతున్నా ఎలాగైనా శ్రీశైల క్షేత్రమే లక్ష్యంగా వందల కిలోమీటర్ల దూరాన్ని సైతం లెక్కచేయకుండా శ్రీశైల క్షేత్రాన్ని చేరుకుంటున్నారు. దాదాపు నెల రోజుల ముందు ఇంటి నుంచి బయలు దేరి రోజుకు 40, 50 కిలోమీటర్ల దూరం నడకసాగించి ఉగాది పర్వదినం కంటే 3,4 రోజులు ముందుగానే శ్రీశైల క్షేత్రానికి చేరుకుంటారు.



భీముడి కొలను కొండను ఎక్కుతున్న కన్నడిగులు

**రథోత్సవం ముగిసే వరకూ శ్రీగిరిలోనే.. :** శ్రీశైల క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఉగాది పర్వదినం సందర్భంగా రథోత్సవం ముగిసే వరకూ ఎన్నిరోజులైనా ఇక్కడే ఉండి రథోత్సవం ముగిసిన వెంటనే తిరిగి తమ స్వగ్రామాలకే వెళ్తారే తప్పా అంతకు మందే క్షేత్రాన్ని విడిచి వెళ్లరు.

**ఆడపడుచుకు పుట్టింటి సారె :** ఇంటి ఆడపడుచుకు ముత్తైదువు సౌభాగ్యంగా పసుపు,కుంకుమ, పట్టుచీర,గాజులు,మంగళ సూత్రాలు (25 గ్రాముల బంగారంతో),6 గ్రాముల బంగారం తెలుపు రంగు వజ్రపురాయి పొదగబడిన ముక్కుపుడుకతో అమ్మవారికి సారె, మల్లికార్జునస్వామికి కొబ్బరి, కలకండ,కర్పూరం,బెల్లం సమర్పిస్తారు.దీనికి ముందుగా పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించి ఢమరుకనాదంతో ఆలయ ప్రవేశం చేసి అమ్మవారికి సారెను సమర్పించి ఆశీస్సులు తీసుకుంటారు. అమ్మవారు తమపై అనుగ్రహం ఉండాలంటే సారెగా సమర్పించిన పువ్వులు అమ్మవారి విగ్రహం నుంచి కింద పడేంత వరకు ఢమరుక నాదాలతో వేడుకుంటారు. పుష్పం కింద పడగానే అమ్మవారి అనుగ్రహం తమపై ఉందని భావించి సంబరపడతారు.

**ఇంట్లో అఖండదీపం వెలిగించి నడక ప్రారంభం :** కర్ణాటక,మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వచ్చే పాదయాత్ర భక్తులు తమ ఇంటి వద్ద శ్రీభ్రమరాం బా మల్లికార్జున స్వామివార్లను తమ ఇంట్లో పూజించి,అఖండదీపం వెలిగించి పాదయాత్ర ప్రారం భిస్తారు.కాలినడక ప్రారంభ సమయంలో వీరు తమ ఇళ్ల వద్ద నుంచే కంబికావళ్ల,నందికోలు, కర్రలతో,పల్లకీ మోసుకుంటూ బయల్దేరుతారు.

**నాగలూటి వీరభద్రస్వామే రక్షకుడు :** నాగలూటి వీరభద్రస్వామిని రక్షకుడిగా భావిస్తూ దాదాపు నెల రోజుల పాటు ఇంటిని వదిలివస్తారు.పాదయాత్ర సమయంలో నాగలూటి వీరభద్ర స్వామిని దర్శించి మొదటి మొక్కు ఆయనకే చెల్లిస్తారు.అనంతరం మెట్ల మార్గం వద్ద కొబ్బరికాయలు సమర్పించి శ్రీశైల మల్లన్న దర్శనానికి బయల్దేరుతారు.

**రొట్టెలు అంటే భలే ఇష్టం :** కర్ణాటక భక్తులకు రొట్టెలు అంటే భలే ప్రీతి.రొట్టెలనే ఆహారంగా తీసుకుని పాదయాత్ర చేస్తుంటారు. శ్రీశైల క్షేత్రం వరకు ప్రతిచోటా అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ తమ రొట్టె తిన్న తరువాతనే ఇతర చోట్ల అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు.

**వెదురు కర్రలంటే మక్కువ :**
ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలక్షేత్రానికి తరలివచ్చే కన్నడ భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం నల్లమలలో దొరికే వెదురుకర్రలంటే చాలా ఇష్టపడతారు.వెదురు కర్రలు, చాటలు ఇలా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లడం ఒక ఆచారంగా భావిస్తున్నారు.